ప్రజాశక్తి
సోమవారం 25 నవంబర్ 2024
5
అనంతపురం

ముగిసిన సత్యసాయి జయంతి వేడుకలు

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

సత్యసాయి జయంతి వేడుకలు ఆదివారంతో ముగిశాయి. ఈ నెల 18 న వేణు గోపాలస్వామి రథోత్సవంతో జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. 23 సత్య సాయి యూనివర్సిటీ స్నాతకోత్సవం, 23 న సత్యసాయి జయంతి వేడుకలు ప్రశాంతి నిలయంలో వైభవంగా నిర్వహించారు. శనివారం జరిగిన వేడుకలకు గవర్నరు అబ్దుల్ నజీర్ ,రాష్ట్ర మంత్రులు సవితమ్మ, సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పల్లె సిందూరరెడ్డి, ఎంఎస్. రాజు హాజరయ్యారు. జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రశాంతినిలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఎస్పీ రత్న ఆధ్వర్యంలో పగడ్బందీగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సత్య సాయి వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, నాయకులు, ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు.

శోకసంద్రంలో ఎల్లుట్ల

మృతుల కుటుంబాలను పరామర్శించిన నాయకులు, అధికారులు

బాధితులకు పరిహారం చెక్కులు అందజేసిన మంత్రి పయ్యావుల

అంత్యక్రియల్లో పాల్గొన్న తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి, తదితరులు

ప్రజాశక్తి - పుట్లూరు

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండల పరిధిలోని ఎన్‌హెచ్-44 రహదారిపై శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు 8 మంది మృతిచెందారు. వీరి మృతదేహాలను ఆదివారం స్వగ్రామానికి తీసుకువచ్చారు. ఈనేపథ్యంలో ఎల్లుట్ల గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాలపెద్దయ్య(50), డి.నాగమ్మ(45), బి.నాగమ్మ(50), డి.రామాంజినమ్మ(42), చిన్న నాగన్న(52), కొండమ్మ(48), జయరాముడు(40), ఈశ్వరయ్య(55) మృతదేహాలను ఆదివారం స్వగ్రామానికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో పలువురు టిడిపి, వైసిపి, ఇతర పార్టీల నాయకులు మృతదేహానికి నివాళులు అర్పించారు. మృతుల కుటుంసభ్యులను పరామర్శించారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మృతదేహాలకు నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలకు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగే చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను, పోలీసులను కోరారు. వీరితో పాటు శింగనమల నియోజకవర్గ టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు నరస నాయుడు, కేశవరెడ్డితో పాటు నాయకులు కోమటికుంట కులశేఖర్ రెడ్డి ఎల్కే చెన్నారెడ్డి, గోవర్ధనరాజు , సుదర్శన్ నాయుడు, బ్రహ్మయ్య , రవి, విజయ్, ప్రసాద్ తదితరులు మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. వైసిపి నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి, ఎంపీపీ రాఘవరెడ్డి, మరుగుపల్లి నాగేశ్వర్ రెడ్డి తదితరులు మృతదేహాలకు నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలకు ఆర్థికసాయాన్ని అందజేశారు. మాజీ ఎమ్మెల్యే యామినీబాల తదితరులు గ్రామానికి సందర్శించి మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు.

బాధితులకు న్యాయం చేయకపోతే కలెక్టరేట్ ముట్టడి : జేసీ

గార్లదిన్నె మండలం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబసభ్యులకు, క్షతగాత్రులకు న్యాయం చేయకపోతే గ్రామస్తులతో కలసి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి మృతదేహాలను నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఇవ్వకపోతే గ్రామస్తుల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు రవీంద్రారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, హరినాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు. గార్లదిన్నె వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరమని టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు,ఆకుల బాబు అన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి మృతదేహాలకు శనివారం నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొన్న వారు మృతుల కుటుంబాలకు రూ. 80వేల ఆర్థికసాయం అందజేశారు.

క్షతగాత్రులను పరామర్శించిన కలెక్టర్, మంత్రి

గార్లదిన్నె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురం నగరంలోని కిమ్స్ సవేరా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం ఉదయం పరామర్శించారు. ప్రమాదఘటనను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ధైర్యం చెప్పారు. అదే విధంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, శింగనమల టూ మెన్ కమిటీ సభ్యులు నరసానాయుడు, కేశవరెడ్డిలతో కలిసి బాధితులను పరామర్శించారు. అధైర్య పడవద్దని ప్రభుత్వ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.

బాధితులకు అండగా ఉంటాం : ఇన్‌ఛార్జి మంత్రి

గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో మృతిచెందిన వారి కుటుంబసభ్యులకు, చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్ భరోసా ఇచ్చారు. అనంతపురం నగరంలోని కిమ్స్ సవేరా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను, వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. గాయపడిన వారి చికిత్స ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలను, అనంతరం చికిత్సకి సంబంధించిన వివరాలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం :మంత్రి పయ్యావుల

రోడ్డు ప్రమాద బాధితులకు ప్రభుత్వం నుంచి సాధ్యమైనంత వరకు సహకారం అందిస్తామని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామంలో ఆదివారం రాత్రి పరామర్శించారు. కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులతో కలిసి మృతుల కుటుంసభ్యులను పరామర్శించారు. ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున మంజూరైన పరిహారానికి సంబందించిన చెక్కులను మంత్రి అందజేశారు. ప్రభుత్వం నుంచి అవుట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ సత్య బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తహశీల్దార్ శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

రోడ్డు ప్రమాదాలకు కారణాలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న కారణాలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి. రాంభూపాల్ కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గార్లదిన్నె మండలం లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది కూలీలు మరణిస్తే కేవలం ఐదు లక్షల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వడం సరికాదన్నారు. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ డిమాండ్ చేసినట్లు మృతుల కుటుంబాలకు శాశ్వత ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ సంవత్సరంలో జిల్లాలో 27 మంది వ్యవసాయ కూలీలు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందారన్నారు. సంఘటన జరిగినప్పుడు హడావుడి చేయడం ఆ తర్వాత వదిలివేడయం అలవాటుగా మారిందని విమర్శించారు. రోడ్డు ప్రమాదాలకు ఆటో డ్రైవర్లే కారణమని వారిని వేధిస్తున్నారన్నారు. ప్రధానంగా వ్యవసాయ పనుల కోసం కూలీలు 50 నుండి 70 కిలోమీటర్లు ఎందుకు వెళ్ళాల్సి వస్తుందో అధికారులు, పాలకులు గుర్తించాలన్నారు. దీనికి పరిష్కారం ఏమిటని గుర్తించడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం అవసరమని అన్నారు. కూలీలకు స్వంత గ్రామాల్లో పనులు లేకపోవడం, ఉపాధి హామీ నిధులు వేల కోట్ల రూపాయలు అక్రమార్కులు కాజేయడమనే ప్రధాన కారణాలని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ప్రమాదాల్లో మృతిచెందుతున్న వారు సొంత భూమి లేనివారు, దళితులు, వెనుకబడిన తరగతుల్లోని వృత్తి దారుల కుటుంబాలకు చెందిన వారే ఉన్నారన్నారు. మృతుల కుటుంబాలకు ప్రకటించిన హామీలు అమలు కావడంలేదు. గతంలో గుంతకల్లు మండలం వై.టి. చెరువు, గార్లదిన్నె మండలం కొప్పలకొండ రోడ్డు ప్రమాదాల మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి ప్రకటించిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని అన్నారు. ప్రమాదాలు నివారించడానికి శాశ్వతంగా తీసుకోవాల్సిన చర్యలపై అఖిలపక్షం వేసి నిర్ణయించాలని వి. రాంభూపాల్ కోరారు.

నివాసాల మధ్య మద్యం దుకాణం

మందుబాబుల హల్‌చల్

ఆందోళనలో యల్లనూరు వాసులు

ప్రజాశక్తి-యల్లనూరు

మండల కేంద్ర ంలోని వైశ్యకాలనీలో నివాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. దీంతో మందుబాబులు మద్యం తాగి నిత్యం హల్‌చల్ చేస్తున్నారు. దీంతో మహిళలు, విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రయివేటు టెండరింగ్ ద్వారా మద్యం షాపులు కేటాయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మందుబాబులు మద్యం తాగుందుకు ప్రత్యేక రూములకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఈనేపథ్యంలో మద్యం దుకాణంలో మందు తీసుకొచ్చి ఎక్కడ పడితే అక్కడ తాగుతున్నారు. మద్యం తాగినప్పుడు తాగుబోతులు నానాఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అంతేగాకుండా ఆ దారిన వెళ్లాలంటే మహిళలు, విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలోని వైశ్యకాలనీలో నివసల మధ్య ఉన్న మద్యం దుకాణాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

మందుబాబులు తాగి పడేసిన సీసాలు, గ్లాసులు

కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

కురుబలకు అండగా ఉంటాం

మంత్రి ఎస్.సవిత, ఎంపి పార్థసారథి

అట్టహాసంగా కనకదాస విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-గుంతకల్లు

రాష్ట్రంలోని కురుబలను అన్నివిధాలా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని బిసి సంక్షేమ శాఖ మంత్రి కె.సవితమ్మ, హిందూపురం ఎంపి పార్థసారథి అన్నారు. ఆదివారం పట్టణ కురుబ సంఘం ఆధ్వర్యంలో పట్టనంలోని బీరప్ప కూడలిలో ఏర్పాటు చేసిన భక్త కనకదాస కాంస్య విగ్రహావిష్కరణ అట్టహాసంగా సాగింది. అనంతరం గుంతకల్లప్ప స్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ వెనుకబడిన సామాజిక వర్గాల అభ్యున్నతికి ఆద్యుడు స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అన్నారు. టిడిపి రాకతో రాజకీయంగా బిసి సామాజిక వర్గాలు రాజకీయ నాయకులుగా ఉన్నత పదవులు పొందారని గుర్తుచేశారు. ఆయన అడుగుజాడల్లో సిఎం చంద్రబాబు బిసి సామాజిక వర్గాలకు రాజకీయంగా పెద్దపీట వేశారన్నారు. కురుబలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించడానికి విద్య మూలం అన్నారు. కావున కురుబలు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. కురుబ విద్యార్థులను విద్యలో ప్రోత్సహించేందుకు పది, ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సంఘం ద్వారా ఆర్థిక ప్రోత్సాహకం అందించాలన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం కురుబలకు సబ్సిడీతో గొర్రెలు మేకలు అందజేస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే మార్కెట్ యార్డు ఛైర్మన్ స్థానాన్ని పార్టీ కోసం శ్రమించిన కురుబ సామాజిక వర్గానికి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ భవాని, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జగదీష్, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ, కురుబ సంఘం గౌరవ అధ్యక్షులు పూజారి బసప్ప, లింగన్న, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సోమశేఖర్, మల్లికార్జున, టిడిపి కురుబ సాధికార సమితి జిల్లా అధికార ప్రతినిధి కురుబ చంద్రశేఖర్, కౌన్సిలర్ లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

అనంత ఐఎంఎకు అవార్డులు

ప్రజాశక్తి-అనంతపురం

వైద్యరంగంలో పలు కీలకమైన బాధ్యతలను నిర్వర్తించినందుకు రాష్ట్రంలో అనంతపురం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) జిల్లా శాఖకు అవార్డుల పంట పండింది. గుంటూరులో జరిగిన 66వ ఐఎంఎ రాష్ట్ర సదస్సులో ఐఎంఎ రాష్ట్ర ఎఎంఎస్ ఛైర్మన్ డాక్టర్ జె.శ్రీనాథ్, అధ్యక్షుడు మురళీకృష్ణ, మాజీ అధ్యక్షుడు డాక్టర్ మనోరంజన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ హేమలత, ఆత్మ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ అభిషేక్‌రెడ్డి అవార్డులను అందుకున్నారు .అత్యధికంగా అవార్డులు వచ్చిన జిల్లాలలో అనంతపురం జిల్లా ఒకటిగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా ఐఎంఎ కమిటీకి పలువురు అభినందలు తెలిపారు.

అవార్డులను అందుకుంటున్న డాక్టర్లు

ఐక్యతకు మారుపేరు ఆర్యవైశ్యులు

పరిశ్రమల శాఖ మంత్రి టీజీ. భరత్

ప్రజాశక్తి-అనంతపురం

దేశావృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఆర్యవైశ్యులు ఐక్యతకు మారుపేరు అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని కెటిఆర్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా అనంతపురానికి చెందిన దూపకుంట్ల శబరి వరప్రసాద్ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులతో వ్యాపార అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఆర్యవైశ్యుల సంక్షేమం, అభివృద్ధి, ఐక్యత కోసం తమ కుటుంబం కట్టుబడి ఉందని గుర్తు చేశారు. నాటి మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు ఎంతోమంది ఆర్యవైశ్యులు దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి వైపు ముందుకు నడిపిన వారు ఆర్యవైశ్యులు అన్నారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా అభివద్ధి చెందాల్సిన అవసరం ఎంతో ఉందని గుర్తు చేశారు. ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రంలో వైశ్యులు రాజకీయాల వైపు మగ్గు చూపాలని ఆకాంక్షించారు. దూపకుంట్ల శబరి వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన అధ్యక్షులుగా తమపై బాధ్యత ఉంచిన ఆర్యవైశ్యులందరికీ రుణపడి ఉంటానన్నారు. ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో ముందుకు రాణించేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వ్యాపార రంగంతోపాటు సేవ రంగాలలోనూ ఆర్యవైశ్యుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఇదేవేదికపై రాష్ట్ర యువజన ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులందరూ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, రాజు, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్, బిజెపి జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాస్, ఆర్యవైశ్యుల సీనియర్ నాయకులు తిరువీధుల జగదీష్, రైస్ బద్రి, చాంబర్ ఆఫ్ కామర్స్ శేషాంజనేయులు, పలు సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

27న మున్సిపల్ కౌన్సిల్

ప్రజాశక్తి-గుత్తి

ఈనెల 27వ తేదీన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నట్లు కమిషనర్ బి.జబ్బార్‌మియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలోనే సభ మందిరంలో జరిగే బడ్జెట్, కౌన్సిల్ సాధారణ సమావేశం జరుగుతుందన్నారు. సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అన్ని విభాగాల అధికారులు హాజరుకావాలని కోరారు.

జిల్లాలో గ్రామ పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

జిల్లా పంచాయతీ అధికారి సమత

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లాలోని పంచాయతీలను అభివృద్ధి పరచి వాటిని ఆదర్శ పంచాయతీలుగా తీర్చి దిద్దాలన్నదే తమ ధ్యేయమని అందుకోసం అన్ని చర్యలు చేపడుతున్నామని శ్రీ సత్య సాయి జిల్లా పంచాయతీ అధికారి సమత పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఆదివారం ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

ప్రశ్న: సత్యసాయి జయంతిని దృష్టిలో ఉంచుకొని పుట్టపర్తి లో ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు?

జవాబు: శ్రీ సత్య సాయి బాబా 99వ జయంతి ఉత్సవాలు ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న తరుణంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. ఇందులో భాగంగా శ్రీ సత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రధాన ద్వారం నుంచి మామిళ్ళకుంట వరకు, ప్రశాంతి రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కడగకుండా చర్యలు తీసుకుంటున్నాం. రహదారులు వెంబడి పిచ్చి మొక్కలు, వ్యర్థాలను తొలగించి, తాగునీటి వసతి వంటి పనులను చేపట్టాం. ఉత్సవాలు ముగిసే వరకు నిరంతర పర్యవేక్షణ, సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పారిశుధ్యకార్మికులను కొంతమందిని ఇక్కడ విధుల్లో నియమించాం.



ప్ర: సంపద సృష్టి కేంద్రాల నిర్వహణ ఏ విధంగా ఉంది?

జ: జిల్లా వ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లు 421 ఉన్నాయి. వాటితో కార్మికులు గ్రామంలో సేకరించిన తడి చెత్త పొడి చెత్తను వేరు వేరు చేసి, వాటిలో వానపాములను వదిలి ఎరువుగా తయారు చేసి ఆ ఎరువును రైతులకు కిలో 40 రూపాయలు చొప్పున అమ్మి దాని ద్వారా పంచాయతీకి ఆదాయం వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నాం. పంచాయతీలలో ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించడం, వీధులను శుభ్రం చేయడం వలన, పంచాయతీ పరిశుభ్రంగా ఉండటమే కాక , చెత్త ద్వారా సేకరించిన ప్లాస్టిక్ బాటిల్ ,ఇనుము ముక్కలు, సిల్వర్ ,తదితర వస్తువుల ద్వారా పంచాయతీలకు కొంత ఆదాయం లభిస్తుంది.

ప్ర : పంచాయతీ సెక్రెటరీ గ్రేడ్ 5 ఉద్యోగుల వేతనాల సమస్యపై మీ సమాధానం ?

జ: పంచాయతీ సెక్రటరీల గ్రేడ్ 5 ఉద్యోగుల శాలరీ విషయంలో కొంతకాలం నుండి సమస్య నెలకొంది. వీరి శాలరీ సమస్య రెండు మూడు నెలల్లో పరిష్కారం అవనుంది.

ప్ర : జిల్లావ్యాప్తంగా పంచాయతీల్లో ఏయే అభివృద్ధి పనులు చేపడుతున్నారు.? ఎంత నిధులు మంజూరు అయ్యాయి?

జ: శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న పంచాయతీలలో డ్రైనేజీ, సిమెంట్ రోడ్లు, గ్రామాల్లో తాగునీటి సమస్య, వీధిలైట్లు ఏర్పాటు రోడ్ల మరమ్మతులకు మొదటి ప్రాధాన్యత నిస్తున్నాం. కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పంచాయతీలకు 2024 -25 సంవత్సరానికి గాను 15వ ఆర్థిక నిధులు క్రింద జిల్లాకు రూ.31.5 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. వీటిని జిల్లా వ్యాప్తంగా ఉన్న పంచాయతీల ఖాతాల్లోకి జమ చేశారు. ఈ నిధుల ద్వారా పంచాయతీలలో అభివృద్ధి పనులను సక్రమంగా జరిగే విధంగా డి ఎల్‌పిఒలకు, ఇఒఆర్‌డిలకు సూచనలు ఇచ్చాం.

ప్ర : ఈవోఆర్డీల ఉద్యోగోన్నతి, జిల్లాలో సిబ్బంది కొరత పై మీ అభిప్రాయం?

జ: ఈవోఆర్డీలకు, పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్ల విషయంలో ఉన్నతాధికారుల నుండి త్వరలో ఉత్తర్వులు అందను న్నాయి. జిల్లా కేంద్రంలో సిబ్బంది కొరత ఉంది. డిపిఆర్‌సిలో ఆర్పీలు నలుగురు ఉండాల్సుండగా ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. జడ్పీ కార్యాలయం నుండి ఇద్దరిని నియమించగా వారు ఇక్కడికి ఇంకా రాలేదు. వారు ఇక్కడికి వచ్చిన తర్వాత అన్ని పనులు సవ్యంగా సాగుతాయి. ఎలాంటి పనులకు ఆటంకం లేకుండా ఉన్న సిబ్బందితోనే సర్దుకు వెళుతున్నాం.

డిపిఒ సమత

రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-నార్పల

జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని నేతాజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 43వ రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ షటింగ్ బాల్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర షటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కూచిపూడి జోసెఫ్ మాట్లాడుతూ షటింగ్ బాల్ క్రీడ జిల్లాలో చాలా అభివృద్ధి చెందుతోందన్నారు. క్రీడకు రాష్ట్ర అసోసియేషన్ నుంచి మంచి మద్దతు లభిస్తోందన్నారు. దాదాపు 450 మంది క్రీడాకారులు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చారన్నారు. ఈకార్యక్రమంలో నేతాజీ స్కూల్ ఫౌండర్ ఎం.మునిరెడ్డి, కరెస్పాండెంట్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ తేజోవంత్‌రెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డి.స్వర్ణకుమారి, సత్యసాయి జిల్లా సెక్రటరీ పూల ప్రసాద్, వివిధ జిల్లాల సెక్రటరీలు కిషోర్‌బాబు, ఈశ్వర్‌నాయుడు, సురేంద్ర, గోవిందనాయుడు, రత్నం, ముత్యం, ప్రవీణ్, అమీర్‌హుస్సేన్, పీడీలు ఉషారాణి, నవత, గణేష్, ప్రవీణ్, నేతాజీ పాఠశాల పిఇటి చెన్నకేశవ, క్రీడాకారులు పాల్గొన్నారు.

26న రాజ్యాంగ పరిషత్ వజ్రోత్సవం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

ఈనెల 26వతేదీన భారత రాజ్యాంగ పరిషత్ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని బిఎఎంసిఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాముడు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని జూనియర్ కళాశాలలో కళ్యాణదుర్గం విఎఎంసిఇఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో 'మనరాజ్యంగంమన భవిత' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 26 ముఖ్యమైన రోజు అన్నారు. 1818 జనవరి 1 జరిగిన బీమా కోరేగా యుద్ధంతో మొదలైన మన ఉద్యమానికి ఫలితం లభించిన రోజు అన్నారు. దీనికి రాజాప్రతాప్ సింగ్ బోస్లే, మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి మతా సావిత్రిబాయి పూలే, రాజర్షి చత్రపతి శాహు మహారాజ్ ఉద్యమాన్ని కొనసాగించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నవంబర్ 26, 1949న రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్‌కు అప్పగించారన్నారు. రాజ్యాంగాన్ని అప్పగించి 75 సంవత్సరాలు అవుతున్నందున వజ్రోత్సవ వేడుకలు ప్రతి భారతీయుడు బాధ్యతగా ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విఎఎంసిఇఎఫ్ కళ్యాణదుర్గం అధ్యక్షులు సురేష్‌బాబు, సెక్రటరీ జగదీష్, ట్రెజరర్ రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు రవిశంకర్, రాజన్న, తిప్పేస్వామి, సన్నీ, వన్నూరుస్వామి, రాజగోపాల్, తాలూకా సభ్యులు ఈశ్వరయ్య, చిన్నకేశవులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

ఈనెల 26న కళ్యాణదుర్గం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను జయంప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అచ్చుత్‌ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆరోజు కళ్యాణదుర్గం, రాయదుర్గం రెవెన్యూ డివిజన్ పరిధిలోని సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల కార్యకర్తలు, కార్మికులు, రైతులతో కలిసి కళ్యాణదుర్గం ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకూ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఆయా ప్రాంతాల్లోని కార్మికులు, రైతులు, ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : డిఆర్ఒ మలోల

ప్రజాశక్తి-అనంతపురం

దుస్తులు పంపిణీ చేస్తున్న డిఆర్ఒ మలోల

జీవితంలో ఎన్ని అడ్డంకులు అవరోధాలు ఎదురైనప్పటికీ చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని.. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డిఆర్ఒ మలోల సూచించారు. భగవాన్ సత్యసాయి జన్మదిన శత జయంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక బాలసదన్‌లో దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎన్నో అడ్డంకులు, అవరోధాలు ఏర్పడినప్పటికీ కుంగిపోకుండా మానసిక ధైర్యంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీదేవి, సాయిట్రస్టు అధ్యక్షుడు విజయ్ సాయికుమార్, అర్జున్, రామాంజనేయులు, సాయిట్రస్టు సభ్యులు రాఘవేంద్ర, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-గుత్తి

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేవారు నవంబర్ 30వతేదీలోగా చేసుకోవాలని సాంఘిక సంక్షేమశాఖ సహాయ అధికారిణి బి.రాధిక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25విద్యా సంవత్సరానికి కళాశాలల్లో చదువుతున్న వారిలో పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాలకు అర్హత ఉన్న విద్యార్థులు తమ కళాశాల యాజమాన్యంతో సంప్రదించి జ్ఞానభూమి వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత కళాశాల, స్థానిక సచివాలయం, సంక్షేమ శాఖల కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కొత్త రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేయడానికి సేవలను వెబ్‌పోర్టల్ కళాశాల లాగిన్‌లో పొందుపరచాలని కోరారు.

ఘనంగా కార్తీక వనభోజనాలు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండల పరిధిలోని ఎస్.కోనాపురం గ్రామంలో నామప్రసాద్, నామ సత్యనారాయణ సోదరుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా కార్తీక వనభోజనా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వారి మామిడి తోటలో ఉన్న ఉసిరిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడే భోజనాలు తయారు చేసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా నామా సోదరులు మాట్లాడుతూ కార్తీక వనభోజన పండుగ అనాదికాలం నుంచి వస్తోందన్నారు. కార్తీకమాసంలో ఈశ్వరునికి ప్రీతిక అయిన ఉసిరి చెట్టుకు పూజలు చేసి వనభోజనాలు ఏర్పాటు చేస్తే సిరిసంపదలు నిండుగా వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నామ సోదరులు, బంధువులు రెండు గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం

నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో నగరంలోని కోవూరు నగర్‌లో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ బాలుర ఆశ్రమానికి ఆదివారం నిత్యావసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్‌పర్సన్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ ట్రస్టు సభ్యులు తన మేనత్త శశికళ, మామ కృష్ణమూర్తి పెళ్లిరోజు సందర్భంగా నిత్యావసరాల పంపిణీకి సహకరించినట్లు తెలిపారు. అలాగే ఆశ్రమం నిర్వాహకులు చక్రపాణి సమక్షంలో ట్రస్టు సభ్యులు హేమలత, ఎర్రిస్వామి కుమారుడు అఖిల్ సాయితేజ్ పుట్టిన పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేసిననట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి శ్రీ సత్యాత్మానంద, సౌధామణి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONBLE DISTRICT JUDGE, ANANTHAPURAM
G.O.P.No.70 of 2024

Between:
Kuruba Honnurappa Mohan Tagore, 15 Years ...Minor
Between:
Kurua Honnurappa Rajeswar kumar,
S/o.Kuruba Honnurappa Narayana,
Residing at D.No.12/517,
Satyanarayanapeta, Guntakal,
Ananthapuram Dist., A.P., ...Petitioner
Vs
- Nil - ...Respondent

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, పై కేసులో మైనరు అయిన కురుబ హొన్నూరప్ప మోహన్ ఠాగూర్‌కి సంబంధించిన ఆస్తిని అమ్ముటకు పైకోర్టులో అర్జీదారుడు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు కేసు **11.12.2024**వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు అర్జీదారుని పరంగా తీర్మానింతురని తెలపడమైనది.

షెడ్యూలు

Open site bearing Plot No.28 situated in Sy.No.285-G2 of Thimmanacherla Village fields in V.V.Nagar near to Door. No.12/517 with in the following boundaries :
East : Open site in Plot No.25
West : 21 Feet Road
North: Open site in Plot No.29
South: Open site in Plot No.27
Measurements :
East - West : 60 Feets or 18.28 Mts
North - South : 40 Feets or 12.19 Mts
Totally : 266.66 Sq.Yards
Hearing Date : 11.12.2024
//By Order of the Court//
S.EDURU VALI, M.A.,M.L.
Advocate, Guntakal
Cell: 9948114369

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

అనంతపురం కలెక్టరేట్ : రాప్తాడు నియోజకవర్గంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.11.10లక్షల చెక్కులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాదాపు 15 మంది అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన వారికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. పేదల ఆరోగ్యం కోసం సిఎం చంద్రబాబు ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇంకా ఎవరైనా సరే అర్హత ఉండి.. చికిత్సలకు సంబంధించిన బిల్లులు సమగ్రంగా అందిస్తే.. కచ్చితంగా సాయం అందుతుందని సునీత భరోసా ఇచ్చారు.

ఓటరు నమోదుకు 183 దరఖాస్తులు

రాయదుర్గం : ఓటరు జాబితా సవరణలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరానికి నియోజకవర్గ వ్యాప్తంగా 183 దరఖాస్తులు వచ్చినట్లు రాయదుర్గం ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సుజాతాదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో కొత్తగా ఓటరు నమోదుకు 88, తొలగింపులకు 40, సవరణలకు 38, పోలింగ్ కేంద్రం మార్పునకు 17 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఆయా మండలాలలో ఓటరు నమోదు ప్రక్రియను మండల తహశీల్దార్లు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు పర్యవేక్షించినట్లు తెలిపారు.

ఓటర్లతో మాట్లాడుతున్న అధికారిణి

అదానీని అరెస్టు చేయాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున

ప్రజాశక్తి-రాయదుర్గం

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ఆర్థిక నేరగాడు అదానీని వెంటనే అరెస్టు చేసి రాష్ట్ర ప్రభుత్వంతో ఆదానీ గ్రూపు చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈమేరకు సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం రాయదుర్గం లోని వినాయక కూడలిలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా ప్రధాని మోదీకి అత్యంత ఆప్తుడైన అదానీ అవినీతి, అక్రమాల బాగోతం అమెరికాలో బయటపడినా ఇప్పటి వరకూ ప్రధాని పెదవి మెదపకపోవడంలో ఆంతర్యం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో ఇదే ప్రధాని ఎలాంటి ఆధారాలూ లేకపోయినా ఢిల్లీ సిఎం కేజ్రీవాల్, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరేన్, టిఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ కవితతోపాటు ప్రతిపక్ష పార్టీ మంత్రులు, నేతలను అరెస్టు చేయించారన్నారు. మరి అదానీ అరెస్టులో ఎందుకు జాప్యం వహిస్తున్నారో చెప్పాలని నిలదీశారు. అదేవిధంగా రాష్ట్రంలో ఆదానీ సంస్థతో చేసుకున్న ఒప్పందాల అమలుపై తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆదానీ సంస్థకు కేటాయించిన భూములను వెనక్కి తీసుకోవాలన్నారు. విశాఖ డేటా సెంటర్‌ను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని, ఇప్పటి వరకూ ప్రజల నుంచి ఆదాని సంస్థ కొల్లగొట్టిన ప్రజల సంపదను వెనక్కి తీసుకోవాలని, అదానీ గ్రూపు అక్రమాలను వెలికి తీసేందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రజలపై భారాలు పడేవిధంగా అదానీ గ్రూపు ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మోదీ ప్రభుత్వం స్పందించి అమెరికా న్యాయస్థానాలు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఆర్థిక నేరస్తుడైన అదానిపై కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు, తిమ్మరాజు, రమేష్, శంకర్, శివ, ఆంజనేయులు, తిప్పేస్వామి, మారన్న, ఓబులేష్, వన్నూరుస్వామి, ఉమేష్, కృష్ణ, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల క్రికెట్ యువతకు స్ఫూర్తి

ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛూఫెర్రర్

ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛూఫెర్రర్‌కు మొమెంటో అందజేస్తున్న టోర్నమెంట్ నిర్వాహకులు

ప్రజాశక్తి-అనంతపురం

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఐపిఎల్ తరహాలో జిల్లాలో ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం యువతకు స్ఫూర్తిదాయకమని ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛూఫెర్రర్ అన్నారు. ఎపి వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్, ఏపీ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ట్రస్టు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్‌ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అధ్యతన ఆదివారం నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో ప్రారంభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. పోటీలు ఉద్యోగులకు ఆటవిడుపుతోపాటు ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు నిత్యం పని ఒత్తిడితో ఉన్న వారికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, బార్ కౌన్సిల్ అధ్యక్షులు గురుప్రసాద్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఇన్‌ఛార్జి కార్యదర్శి భీమ్‌లింగారెడ్డి, జుడీషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్, విజయరాజు, ప్రముఖ న్యాయవాది గురుప్రసాద్, జయరామిరెడ్డి, బిసి.అశోక్ రెడ్డి, బాలాజీనాయక్, షాహిర్, రవినాయక్, గంగాధర్, మురళి, మారుతి, గంగాధర్, మహీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదాం

నూర్‌బాషా ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎస్.బాజీ

ప్రజాశక్తి-గుత్తి

సమావేశంలో మాట్లాడుతున్న నూర్‌బాషా ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎస్.బాజీ

నూర్‌బాషా (దూదేకుల) హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదామని నూర్‌బాషా ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎస్.బాజీ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని నిజామీ షాదీఖానాలో నూర్‌బాషాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా స్థానిక గాంధీ కూడలి నుంచి ప్రదర్శనగా షాదీఖానాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూర్ భాషా లను ఇండియన్ ముస్లిం దూదేకుల అని జీవో ను ప్రభుత్వం విడుదల వరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. దూదేకుల కులస్తులు చైతన్యం కావాలన్నారు. రాష్ట్రంలో తమ సామాజిక వర్గాన్ని ఒక ప్రాంతంలో ఒక విధంగా పిలుస్తారన్నారు. రాష్ట్రంలో నూర్‌బాషా సామాజిక వర్గానికి సంబంధించి దాదాపు 25 లక్షలు జనాభా ఉందన్నారు. అయితే ప్రభుత్వాల వద్ద సరైన లెక్కలు లేవని, ఐదు లక్షల మాత్రమే జనాభా ఉందని చెప్పడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాషా ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర నాయకులు సిద్దయ్య, ఉమర్ ముక్తాల్, అబ్దుల్ రజాక్, డి.హుస్సేన్‌పీరా, గౌస్‌పీరా, స్థానిక నాయకులు అబ్దుల్ సుభాన్, ఖాజా హుస్సేన్, వరిగడ్డి షేక్షావలి, డి.మహబూబ్ బాషా,డి.షఫీ, ఫజులుల్లా తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

గుత్తి నూర్‌బాషా ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ గౌరవాధ్యక్షులుగా విశ్రాంత డిఎస్పీ డి.హొన్నూరుసాహెబ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.హొన్నూరుబీ, జిఎం.బాషా, పి.మహమ్మద్‌అలీ, ఎరికలప్ప, హుస్సేనప్ప, అధ్యక్షులుగా పి.చాంద్‌బాషా, ప్రధాన కార్యదర్శిగా డి.కుళ్లాయి, ఉపాధ్యక్షులుగా మహబూబ్‌బాషా, ప్రింటింగ్ ప్రెస్ బాషా, ఇక్బాల్, బాబా ఫక్రుద్దీన్ (బాబు), సంయుక్త కార్యదర్శులుగా దస్తగిరి, బాబు, కోశాధికారులుగా డి.వరిగడ్డి మాబు, నూరామోదీన్, న్యాయ సలహాదారులుగా న్యాయవాదులు ఫక్రుబాషా, నూర్ మొహమ్మద్ ఎన్నికయ్యారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో ఎమ్మిగనూరు డీఎస్పీ మరూరు ఉపేంద్రబాబు

ప్రజాశక్తి-అనంతపురం

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు

ఉన్నత విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తామని ఎమ్మిగనూరు డీఎస్పీ మరూరు ఉపేంద్రబాబు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని జీసెస్‌నగర్ జయమానెమ్మ కళ్యాణ మండపంలో ఉమ్మడి అనంతపురం జిల్లా నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చన్నారు. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే అత్యుత్తమ స్థానాల్లో స్థిరపడుతారన్నారు. అనంతరం టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 50 మంది విద్యార్థులకు పురస్కారాలు, సర్టిఫికెట్లు, నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటరంగయ్య, పివి రమణయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, బాలతాత, దేవ ప్రసాద్‌రావు, ఏడుకొండలు, అనంతపురం రూరల్ ఎంపిడిఒ పులివర్తి దివాకర్, డిప్యూటీ ఇఇ వివేకానందస్వామి, కార్పొరేటర్ శేఖర్‌బాబు, డైరెక్టర్లు ఆదినారాయణ, కొండన్న, మాజీ డైరెక్టర్లు శ్రీనివాసులు, యల్లనూరు ప్రసాద్, ఎంవి రమేష్ బాబు, ఎం రామాంజనేయులు, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారులు శివప్రసాద్, వెలుగు శ్రీనిధి డైరెక్టర్ అనిమేష్ బాబు, శివశంకర్, విజయనగరం నాగరాజు, జెవి రమణ, శంకర్‌నారాయణ, నాగరాజు, సాంబశివుడు, శివయ్య, సత్యనారాయణమ్మ, మమత, ఉషాదేవి, తదితరులు పాల్గొన్నారు.

కవులను సన్మానిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

అట్టహాసంగా 'అనంత' కవితోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం

లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ్డీ సుధాకర్ అధ్యక్షతన ఆదివారం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అనంత కవితోత్సవం, జాతీయ శతాధిక కవిసమ్మేళనం అట్టహాసంగా సాగింది. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, జానపద కళల అకాడమీ తొలి అధ్యక్షులు పొట్లూరి హరిక్రిష్ణ మాట్లాడుతూ కవులు, కవయిత్రులు సమాజ దిక్సూచికలు అన్నారు. మీ ప్రయాణం ఇలాగే కొనసాగాలన్నారు. ఈకార్యక్రమంలో యువ కవులు అశోక్, అనిల్, శ్రీనివాస్, తిరుపతి జిల్లా అధ్యక్షురాలు ధనాశి ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం

రాయదుర్గం : పట్టణంలోని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి నివాసంలో ఆదివారం డి.హీరేహాల్ మండల స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెలాఖరులోపు నిత్యావసర సరుకులను తరలించాలి

జిల్లా సివిల్ సప్లయ్ అధికారి టి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-శింగనమల

మండల కేంద్రంలోని స్టాక్ పాయింట్ నుంచి నెలాఖరిలోపు అన్ని చౌక దుకాణాలకు నిత్యావసర సరుకులను తరిలించాలని జిల్లా సివిల్ సప్లయ్ అధికారి టి.వెంకటేశ్వర్లు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని స్టాక్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని స్టాక్ పాయింట్ నుంచి శింగనమల, నార్పల, బుక్కరాయసముద్రం, గార్లదిన్నె మండలాల్లోని 136 రేషన్ దుకాణాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఇప్పటి వరకూ 60 శాతం మాత్రమే తరలించారన్నారు. ఈనెల 30వతేదీలోపు వందశాతం పూర్తి చేయాలని సూచించారు. డీలర్లు 1వ తేదీ నుంచి గ్రామాల్లో రేషన్ పంపిణీ చేయాలని సూచించారు.

మాట్లాడుతున్న జిల్లా సివిల్ సప్లయ్ అధికారి టి.వెంకటేశ్వర్లు

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉరవకొండ

వజ్రకరూరు మండలంలోని చాబాల సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ప్రభుత్వం నుంచి మంజూరైన దుప్పట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మల్లెల జగదీష్ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించి బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కాలయాపన చేయకుండా ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అంతకుముందు హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. తర్వాత మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ధనంజయ, సిబ్బంది దశరథ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆటోల్లో పరిమితికి మించి తరలిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-శింగనమల

నిబంధనలను అతిక్రమిస్తూ ఆటోల్లో అధికమందిని తరలిస్తే చర్యలు తప్పవని సిఐ కౌలుట్లయ్య హెచ్చరించారు. ఆదివారం మండల పరిధిలోని శివపురం వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. జాగ్రత్తలు తీసుకుని వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగవన్నారు. అంతేగాకుండా వాహనదారులు వాహనాలకు సంబంధించిన రికార్డులను దగ్గరే ఉంచుకోవాలన్నారు. అలాగే డ్రైవర్లు యూనిఫారంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శరత్‌చంద్ర, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మృతులకు నివాళి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండలం పరిధిలోని పోలేపల్లికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు తిప్పేస్వామి(50), ఎర్రప్పదొడ్డి గ్రామానికి చెందిన గొల్ల నరసింహులు (45) మృతదేహాలకు టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆదివారం నివాళు లర్పించారు. వారు మృతిచెందిన విషయం తెలుసుకున్న శ్రీరాములు ఆయా గ్రామాలకు చేరుకుని మృతదేహాలకు పూలమాలలు వేసి అంజళి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రభావతమ్మ, మాజీ సర్పంచి రామచంద్రప్ప, ఎంపిటిసి ఆంజనేయులు, సర్పంచి మంజునాథ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి నాగరాజు, మాజీ ఎంపిపి మంజుల వన్నూరుస్వామి, పెంకుల మల్లికార్జున, పోలేపల్లి, ఎర్రపుదొడ్డి గ్రామాల టిడిపి నాయకులు కిష్ట, గౌడ, వెంకటేశులు, పరమేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

కనకదాస విగ్రహ ఏర్పాటుకు విరాళం

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

కళ్యాణదుర్గంలోని హిందూపురం బైపాస్ (కనకదాస సర్కిల్)లో భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకు గుండిగానిపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ నీలాస్వామి రూ.10వేల విరాళం అందజేశారు. ఈమేరకు నియోజకవర్గ కురుబ సంఘం అధ్యక్షులు కామక్కపల్లి నాగరాజుకు ఆదివారం సంబంధించిన మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కురుగౌడ, మాజీ డీలర్ శివలింగ, ఐ టీడీపీ కోఆర్డినేటర్ బజ్జన్నగౌడ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను అమరావతిలోని సిఇఒ కార్యాలయ ప్రత్యేక అధికారి జి.వెంకటేశ్వర్లు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెస్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన 179, 185, 187 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటరు నమోదు, ఓటర్ జాబితాలో చేర్పులు, మార్పులపై బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.ఓబులేసు, మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అక్బర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-అనంతపురం

డాక్టర్ అక్బర్‌కు మొమెంటో అందజేస్తున్న దృశ్యం

ఎంతో మందికి కంటిచూపు ప్రసాదించిన కార్యక్రమంలో భాగస్వామ్యులైన డాక్టర్ అక్బర్‌కు ఎల్‌వి ప్రసాద్ ఐ ఆసుపత్రి యాజమాన్యం అభినందనలు తెలిపింది. డాక్టర్ అక్బర్ కంటి ఆసుపత్రిలో ఎల్వీ ప్రసాద్ ఐ ఆసుపత్రి, ఐ బ్యాంకు నుంచి ఐ బ్యాంకు మేనేజర్ కృష్ణకాంత్, అనంతపురం ఇన్‌ఛార్జి శ్రీకాంత్, డాక్టర్ అక్బర్ కలిసి 50వేల కార్నియా ట్రాన్స్‌ప్లాంట్స్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అక్బర్‌ను సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఆరీఫ్ జాన్, నిజాం, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఎద్దుల బండి, ద్విచక్ర వాహనం ఢీ..వ్యక్తి మృతి

మృతిచెందిన ప్రభాకర్‌నాయుడు

యల్లనూరు: పుట్లూరు మండలం నారాయణ రెడ్డి పల్లి వద్ద ఎద్దుల బండిని ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. మరొకరు తీవ్ర గాయాల పాలయ్యారు. ఆదివారం జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించిన స్థానికులు తెలిపిన వివరాల మేరకు యల్లనూరు మండల పరిధిలోని కూచివారి పల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ నాయుడు (40), వెంకటేష్ కలసి పుట్లూరు మండలం కవడవకల్లు గ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలు దేరారు. పుట్లూరు మండలం నారాయణ రెడ్డి పల్లి మలుపు వద్ద పొలాల నుండి వస్తున్న ఎద్దుల బండిని వీరి ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రభాకర్ నాయుడు అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రగాయాలపాలైన వెంకటేష్ ఆపస్మారకస్థితిలోకి వెళ్లాడు. స్థానికులు చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. మృతుడు ప్రభాకర్ నాయుడుకు భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు. వెంకటేష్‌కు భార్య, ఇద్దరు కుమార్తె లు, కుమారుడు ఉన్నారు. కూచివారి పల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

బెంగళూరు రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థి మృతి

రామేశ్వర్‌రెడ్డి (పాతచిత్రం)

ఉరవకొండ : కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు హోరువల్లి కనకపుర రోడ్డులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉరవకొండ పట్టణానికి చెందిన బీటెక్ విద్యార్థి రామేశ్వర్‌రెడ్డి మృతిచెందాడు. ఉరవకొండలోని భారత్ ఫర్టిలైజర్ నిర్వాహకులు సంజీవరెడ్డి కుమారుడు రామేశ్వర్ రెడ్డి (19) బెంగళూరులోని దయానంద సాగర్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం తోటి విద్యార్థి పుట్టినరోజు వేడుకలకు వెళ్లాడు. మిత్రులతో కలిసి వేడుకలు ముగించుకుని ఆటోలో హాస్టల్‌కు బయలుదేరారు. హోరువల్లి కనకపుర రోడ్డు సమీపంలోకి వచ్చేసరికి ఆటోను కర్ణాటక బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామేశ్వర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి.

పట్టపగలే చోరీ

ఉరవకొండ : పట్టపగలే ఓ ఇంట్లో చోరీ జరిగిన ఘటన ఆదివారం మండలంలోని చిన్న ముష్టూరులో చోటు చేసుకుంది. గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన ఇంట్లో పట్టపగలే చోరీ చోటు జరగడంతో గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. బాధితుల వివరాల మేరకు.. చిన్నముష్టూరులోని 42వ జాతీయ ప్రధాన రహదారికి పక్కనే చౌడమ్మ కుటుంబం నివసిస్తోంది. ఇందులో భాగంగానే ఇంటికి తాళం వేసి తోటలోకి వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చే సరికి తలుపులు ధ్వంసం చేసి బీరువాలోని 10 తులాల బంగారు ఆభరణాలు, రూ.60వేల నగదును అపహరించినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్తో తనిఖీ చేయించారు. జాగిలం బాధితుని ఇంటి నుంచి జాతీయ రహదారిపైకి వచ్చి ఆగింది. నిత్యం జనసంచారం ఉండే ప్రదేశంలో పట్టపగలే చోరీ జరగడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.